

Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

నిజామాబాద్


కామారెడ్డి

శుక్రవారం, 18 అక్టోబర్ 2024

పేజిలు : 09

## ఆర్మూర్ ఎమ్మెల్యే పై పోలీసులకు ఫిర్యాదు

ఆర్మూర్ ప్రతినిధి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :




ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పై బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం పోలీసులకు తెలియ జేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ హేళనగా మాట్లాడడం, వారిని పలు రకాలుగా అవమానాలకు గురి చేస్తున్నాడని పార్టీ నాయకులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. దీంతో మతకల్లోలాలు ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. ఎమ్మెల్యే పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు గుంజల పృథ్వీరాజ్, అగ్గు క్రాంతి .......

మిగతా 5 లో..

## పలు పాఠశాలలను తనిఖీ చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :



కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు పాఠశాలలను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దేవునిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను, మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఉగ్రవాయి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను, బిబిపేట్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసి భోజనాన్ని పరిశీలించారు. అనంతరం.......

మిగతా 5 లో..

## ప్రైవేట్ ఆసుపత్రిలో బాలుడు మృతి - బంధువుల ఆందోళన


నిజామాబాద్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :




నిజామాబాద్ నగరంలోని సాయి ఆయుష్ ఆస్పత్రిలో నవజాత శిశువు గురువారం మృతి చెందాడు. పూర్తిస్థాయి నెలలు నిండకముందే పుట్టిన బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాలుని మృతికి వైద్యులే కారణమంటూ ఆస్పత్రి ఎదుట బాధితులు ఆందోళన చేపట్టారు. చిన్నారి మృతి చెందడంతో బంధువులు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా చిన్నారి తండ్రి నరేశ్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని రెంజల్ మండలం తాడ్బిలోకి చెందిన తన భార్య నాగమణి ఏడు నెలల గర్భిణి గత నెలలో బాలుడికి జన్మనిచ్చిందని తెలిపాడు. బాబు తక్కువ బరువు ఉండడంతో సాయి ఆయుష్ ఆస్పత్రిలో చేర్పించామని పేర్కొన్నాడు. బాలుడికి చికిత్స అందించేందుకు ఆసుపత్రి యాజమాన్యం .......

మిగతా 7 లో..

## ఆటో డ్రైవర్లకు ఏదీ జీవన భృతి?



రాజంపేట, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :

- ఏటా రూ. 12వేలు ఇస్తామని కాంగ్రెస్ హామీ.
- నెలలు కావస్తున్నా అందని సాయం.
- పథకం ఊసే ఎత్తని రాష్ట్ర ప్రభుత్వం.
- ఫ్రీ బస్సులతో ఆటోలకు తగ్గిన గిరాకీ.
- ఈఎంఐలు కట్టలేక.. కుటుంబాలు గడువక అవస్థలు..
- జీవన భృతి ఇవ్వాలని డ్రైవర్ల డిమాండ్.

కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్ల జీవనం ఆగమ్యగోచరంగా మారింది. చాలామంది డ్రైవర్ల కుటుంబాలకు పూట గడవడమే కష్టమైంది. మహాలక్ష్మి పథకం అనంతరం ఆటోలకు గిరాకీ లేక.. ప్రభుత్వం పట్టించుకోక అరిగోస తీస్తున్నారు. డ్రైవర్ల ఆందోళనలకు దిగొచ్చిన సర్కారు ఏటా రూ. 12వేల జీవన భృతి ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటికీ ఆచరణకు నోచలేదు. స్వయంగా మంత్రులు ప్రకటించి తొమ్మిది నెలలు అయినా ఇప్పటికీ అమలు చేయలేదు.. మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నది. ఆధార్ కార్డు చూపిస్తే పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌ల్లో ఉచితంగా జర్నీ చేసే వెసులుబాటు కల్పించింది. ఈ పథకం ఆటోల గిరాకీపై ప్రభావం చూపుతున్నది. సర్కారు నిర్ణయంతో తాము తాము వీధిన పడ్డామంటూ ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టగా, డ్రైవర్లను ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీకి వారికి మద్దతు నిలిచింది. వరుస ఆందోళనలకు ప్రభుత్వం దిగి వచ్చింది. ఆటో కార్మికుల ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కల్లిబొల్లి....

మిగతా 7 లో..

## ఇద్దరు హాస్టల్ సిబ్బందికి మెమోలు జారీ

నాగిరెడ్డి పేట్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :




నాగిరెడ్డి పేట మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్లో బుదవారం రాత్రి విధుల నిర్వాహణలో నిర్లక్ష్యం చేసిన ఇద్దరు హాస్టల్ సిబ్బందికి మెమోలు జారీ చేస్తున్నట్టు జిల్లా ఏ ఎస్ డబ్ల్యూ అధికారి వెంకటేష్ తెలిపారు. ఆయన గురువారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రజిత ఆదేశాల మేరకు హాస్టల్ లో విచారణ జరిపారు. దసరా సెలవులు అనంతరం బుదవారం కేవలం ఇద్దరు విద్యార్థులు మాత్రమే హాస్టల్ కురాగా, ఇద్దరు విద్యార్థులకు సాయంత్రం హాస్టల్ సిబ్బంది భోజనం పెట్టి ఇంటికి వెళ్లిపోయారు. రాత్రి అవుతున్నా హాస్టల్ సిబ్బంది హాస్టల్లో ఎవరు లేకపోవడంతో విద్యార్థులు భయపడటంతో , స్థానికులు ఈ విషయాన్ని తెలుసుకొని విద్యార్థుల తల్లి దండ్రులకు సమాచారం అందించారు. దీంతో...

మిగతా 9 లో..

# వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగ నియమాకాలు చేపట్టాలి - ఎమ్మార్పీఎస్

**కామారెడ్డి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

మాదిగలను మోసం చేస్తే భారీ మూల్యం తప్పదు ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ మాదిగ అన్నారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా అమలు చేసినప్పటికీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారు వర్గీకరణ అంశాన్ని పక్కనపెట్టి ఆయన గత అసెంబ్లీ సమావేశంలో అసెంబ్లీ సాక్షిగా సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణ అమలుచేస్తానని అమలు చేస్తారని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం జరిగింది..దానికి భిన్నంగా మాలల కు తలగి డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం జరిగింది మాదిగల కన్యాయం జరిగినప్పటికీ ఇకనైనా ఉద్యోగ నియామకాలు నిలుపుదల చేసి వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగాలు ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా డిమాండ్ చేస్తుంది.. లేనియెడల మందకృష్ణ మాదిగ ఆయన ఏ పిలుపు ఇస్తే ఆ పిలుపుకు మాదిగలంతా సిద్ధంగా ఉంటామని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా తరపున పిలుపునిస్తున్నారు.మందకృష్ణ మాదిగ డిసెంబర్ 21 వరకు డెడ్లైన్ విధించిన సంగతి తెలిసిందే



నేను లేనియెడల మాదిగలవంత కాంగ్రెస్ ని వీడే సంఘటన ఎదురైతే అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట్రాములు కామారెడ్డి మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు తక్షణమే మాల ప్రజా ప్రతినిధి గుడిసె వివేక్ వారు ఎమ్మెల్యే మాలలకు సపోర్టుగా ఎలా తిరుగుతుందో ఆయనను చూసి మాదిగలు ప్రజాప్రతిని సిగ్గు తెచ్చుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం.మీరు కూడా ఐనెల మాదిగల వైపు ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఈ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆగం చేసిన అకాల వర్షం

**లింగంపేట్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

- ❖ కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయిన వరి కుప్పలు
- ❖ వరదకు కొట్టుకుపోయిన వరి ధాన్యం



రైతులు ఆరుగాలం పండించిన వరి ధాన్యం బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసి ముద్దయి రైతుకు కన్నీరే మిగిల్చిందని పలువు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి అందరు నిద్రిస్తున్న సమయంలో ఒకేసారి కుండపోత వర్షం పడడంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన వరి ధాన్యం పూర్తిగా నానిపోయి రైతులకు నష్టం వాటిల్లింది. మండలంలోని పోల్కంపేట్, కన్నాపూర్, పరుమల్ల, శెట్పల్లి, భవానిపేట్, సజ్జన్పల్లి, శెట్పల్లి సంగారెడ్డి, మెంగారం, గ్రామాల తోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన వరి ధాన్యం వరదకు కొట్టుకుపోయి భారీ నష్టం వాటిల్లి రైతులను అగంచేసింది.ఎలాంటి ఆంక్షలు విధించకుండా వర్షానికి తడిసి ముద్దయిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. మండలం లోని వివిధ గ్రామాల్లో వ్యవసాయ అధికారులు సందర్శించి వరదకు కొట్టుకపోయిన వరి ధాన్య రైతుల వివరాలను సేకరించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు

# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించాలి

**కామారెడ్డి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

- అంగన్వాడి కేంద్రాన్ని, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున గాంధారి మండలం ముదోలి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పెద వర్గాల పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారం అందించడం జరుగుతున్నదని, వాటిని సక్రమంగా అందించాలని అన్నారు. చిన్నారులకు ఆటపాటలు, విద్యా బుద్ధులు నేర్పించాలని తెలిపారు. కేంద్రంలో 25 మంది పిల్లలను నమోదు చేయగా 17 మంది మాత్రమే అటెండెన్స్ ఉందని, మిగతా పిల్లలను కేంద్రాలకు వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఆరోగ్యవంతంగా లేని పిల్లలకు బాలామృతం అందించాలని తెలిపారు. పోషకాహార లోపం కలిగిన పిల్లల్ని స్థానికులు దత్తత తీసుకొని న్యూట్రిషన్ అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల హాజరు , వంట గదులను కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని, కేంద్రానికి రాని పిల్లలను వచ్చే విధంగా వారి పోషకులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని సిడిపిఓ, సూపర్వైర్లతో అన్నారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులు శుభ్రంగా లేవని, వాటిని శుభ్రపరచాలి ప్రిన్సిపాల్ కు తెలిపారు. గతంలో పాఠశాలల్లో చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, తహసీల్దార్ సతీష్ రెడ్డి, సి.డి. పి. ఒ. స్వరూప రాణి, సూపర్వైజర్ వినోదిని, మండల విద్యాధికారి, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం విక్రయించాలి - ప్రత్యేక అధికారి సురేందర్

**లింగంపేట్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయిం చాలని ప్రత్యేక అధికారి సురేందర్ రైతులకు సూచించారు. ఆయన గురువారం లింగం పేట్ మండలంలోని భవాని పేట్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరికి ప్రభుత్వం మంచి గిట్టుబాటు ధర ఇస్తుందన్నారు. దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. పోల్కంపేట్,కన్నాపూర్, ముస్తాపూర్,గ్రామాల్లో డిపిఎం రమేష్ బాబు, ఎంపీడీవో నరేష్ లు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్డియం రవికాంత్,ఏపిఎం చామంతుల శ్రీనివాస్,వివిధ గ్రామాల సీసీలు పంచాయతీ కార్యదర్శులు,వివో అధ్యక్షులు,విఓఏలు గ్రామ పెద్దలు మహిళలు రైతులు పాల్గొన్నారు.

# సొంత జిల్లాకు రావడం ఆనందంగా ఉంది - విద్యుత్ శాఖ ఏఈ

**బిక్కనూర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

సొంత జిల్లాకు బదిలీ కావడం ఆనందంగా ఉందని, మండల కేంద్రానికి చెందిన అనంతవరం గంగాధర్ అన్నారు. గురువారం ఆయన జిల్లాలోని సదాశివ్ నగర్ మండల విద్యుత్ శాఖ అధికారిగా నియమితులైన సందర్భంగా, బిక్కనూర్ మండల విద్యుత్ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా అదిలాబాద్ జిల్లాలో విధులు నిర్వహించి సొంత జిల్లాకు



బదిలీ కావడం తనకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బిక్కనూర్ మండల విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు

# బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత

**రెంజల్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



రెంజల్ మండలంలోని సాటపూర్ గ్రామానికి చెందిన పత్రి సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తాజా మాజీ సర్పంచ్ వికార్ పాషా తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మనోరమ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సురేష్ పరామర్శించారు. పెగడపల్లి వెళ్లే రోడ్డులో ప్రమాదానికి గురికావడంతో చేతు విరగడంతో పాటు, తలకు కూడా గాయలు కావటం జరిగిందన్నారు. చికిత్స కొరకు ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ 5000 రూపాయలను అందజేశారు. ఆయనతోపాటు గ్రామానికి చెందిన గంగాధర్ గౌడ్ 5000, నాగేష్ 5000, రామన్న 2000, మధు1000, సంతోష్ 1000, అలీమ్ 1000, చిన్నరాజు 1000 రూపాయి చొప్పున సుమారు 21000 ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. ఆయన తొందరగా కోలుకోవాలని అన్నారు.

# సౌత్ క్యాంపస్ విద్యార్థి కుటుంబానికి విద్యార్థుల చేయూత

**బిక్కనూర్, అక్టోబర్ 17, సూర్యా మేజర్ న్యూస్ :**



మండలంలోని స్థానిక బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని దక్షిణ ప్రాంగణానికి చెందిన విద్యార్థి ప్రీతమ్ ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబానికి అండగా ఉండేందుకు దక్షిణ ప్రాంగణ విద్యార్థులు సేకరించిన ఒక లక్ష 13,300 రూపాయల చెక్కును గురువారం విద్యార్థి కుటుంబ సభ్యులకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి అందజేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ విద్యార్థి మృతి ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. సౌత్ క్యాంపస్ విద్యార్థికి ఇలా జరగడం దురదృష్టకరం అన్నారు. ప్రీతమ్ కుటుంబానికి యూనివర్సిటీ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి కుటుంబానికి అండగా ఉ ండేందుకు సౌత్ క్యాంపస్ విద్యార్థులు,అధ్యాపకులు,పూర్వ విద్యార్థులు విరాళాలు అందించారని, ఇంకా ప్రీతమ్ కుటుంబానికి వీలైన రీతిలో సాయంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ సెల్ డైరెక్టర్,సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్,హాస్టల్ వార్డెన్ లు డాక్టర్ యాలాద్రి, డాక్టర్ సునీత అధ్యాపకులు డాక్టర్ మోహన్ బాబు,అంజయ్య,హరిత,ప్రతిజ్ఞ,నాగరాజు,నారాయణ,రమాదేవి, నర్సయ్య,ఇంద్రకరణ్,పోతన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకుల పంపిణీ

**బిక్కనూర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన మంగలి నారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన మట్టి రామ్ రెడ్డి నారాయణ కుటుంబ సభ్యులకు నెలకు సరిపడే బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు రామ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గాంధారి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



గాంధారి మండలంలోని సితాయిపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ప్రారంభించారు. కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. అనంతరం ముదెల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రాతమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు. పిల్లలకు అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గాంధారి ఏఎంసి చైర్మన్ పరమేశ్వర్, ఎల్లారెడ్డి ఆర్డిఓ, తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీఓ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

# పదోన్నతులలో జాప్యంపై క్యాంపస్ లో అధ్యాపకుల నిరసన

**భిక్కనూర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



మండలంలోని బిటిఎస్ వద్ద ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని దక్షిణ ప్రాంగణంలో విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ సహాయ ఆచార్యులు పదోన్నతులు ఇవ్వడంలో తీవ్రమైన జాప్యం జరుగుతున్నందున అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా గురువారం అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించకపోవడం, అర్హత ఉన్న పదోన్నతులు పొందలేక పోతున్నామని తెలిపారు. అధికారులు స్పందించి పదోన్నతులు కల్పించాలని కోరారు. అనంతరం సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మోహన్ బాబు, హరిత, అంజయ్య, నాగరాజు,ప్రతిజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# విలీన సభన గోడ పత్రాల ఆవిష్కరణ

**రెంజల్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**




ఆవిష్కరణ చేపడుతున్న దృశ్యం

ఈనెల 20వ తేదీన హైదరాబాదులో నిర్వహించే విలీన సభను విజయ వంతం చేయాలంటూ గోడ పత్రాల ఆవిష్కరణను చేపట్టినట్లు నాయకులు పార్వతి రాజేశ్వర్ తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో విలీన సభ గొడవ పత్రాల ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా కార్మిక వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందన్నారు. దేశ సంపదను, కార్మికుల జీవితాలను కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే 14 రాష్ట్రాల్లో కార్మికుల పక్షాన పోరాడు తున్న టి.యు.సి.ఐ లో ఐ.ఎఫ్.టి.యు ను విలీనం చేస్తున్నామన్నారు. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలో రెండు కార్మిక సంఘాల విలీనం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఈనెల 20న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీన సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు జిల్లాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్టి నడిపి నాగన్న, ఓడ్డెన్న, షేక్ నసీర్, పోశెట్టి, గోపాల్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం

**రెంజల్ ,అక్టోబర్ 17, సూర్యా మేజర్ న్యూస్ :**

- **ప్రైవేటు వద్ద ధర లేకపోవడం**
- **ఆందోళనలో రైతులు**



లింగంపేట్ మండలంలోని రాంపల్లి గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ గ్రామ కమిటీని నిర్వహించినట్లు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాజిద్ ఖాన్ తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్, మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆదేశానుసారం గ్రామ కాంగ్రెస్ నాయకులతో చర్చించి ఇందిరమ్మ కమిటీని ఏకగ్రీవం చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ కార్యకవర్గ కమిటీ సభ్యులుగా మార్గం సాయిలు,చిన్న బాలయ్య, మార్గం రాజయ్య,మొలుగు అంజయ్య, పుల్ల బోయిన అనిత,పుల్లబోయిన స్వరూప లను ఏకగ్రీవంగా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బక్క నారాయణ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**రెంజల్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి తహసిల్దార్ శ్రవణ్ కుమార్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మూల రామాయణ రచయిత, మహా గాయత్రి వర ప్రసాదితుడు, వ్యాకర చంద్రస్సుకారుడు, స్వర ప్రజానీకానికి మూల కారకుడు మరియు మార్గదర్శకుడని అన్నారు. అనంతరం ఆయా ప్రభుత్వ మరియు పాఠశాలలో వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతనగ్రంథాలయ చైర్మన్ ను సన్మానించిన సుభాష్ రెడ్డి మిత్ర బృందం

**కామారెడ్డి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



గురువారం రోజున ఎన్నికైన జిల్లాగ్రంథాలయ సంస్థ మద్ది చంద్రకాంత్ రెడ్డి ని గురువారం రోజున కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన “శ్రీ మద్ది చాంద్రకాంత్ రెడ్డి”లి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించిన శాలువ కప్పి బొకే అందచేశారు సుభాష్ రెడ్డి గారి తరపున ప్రత్యేక అభినందనలు తెలియచేయమన్నారు. ఈ కార్యక్రమములో కప్పేర రవీందర్ రెడ్డి, మట్ట శ్రీనివాస్, జీవన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సాయికుమార్లి మరియు తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**గాంధారి, కామారెడ్డి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



నాగిరెడ్డి పేట్ మండలంలోని వివిధ గ్రామాలలో దసరా ఉత్సవాలను శనివారం మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. దసరా పండగ సందర్భంగా అందరు నూతన వస్త్రాలను ధరించి గ్రామ పొలిమేరలకు వెళ్లి శుభసూచకమైన పాల పిట్టను దర్శించుకొన్నారు. అనంతరం జమ్మి చెట్టు కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుల, మతాలకు అతీతంగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో జరిగిన దసరా ఉత్సవాల్లో భాగంగా ఆయుధ పూజ, శమ్మి పూజ కార్యక్రమంలో స్థానిక మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు గ్రామంలో దసరా పండగ సందర్భంగా స్థానిక కళాకారులు కోలాట ఆడుతూ, పాడుతూ జడకొప్పు వేశారు. మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి కళాకారులతో కలిసి జడకొప్పు ఆటలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల ప్రజలు ఆయా గ్రామాలలో అందరూ కలిసి, మెలిసి విజయ దశమి ( దసరా ) ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో జరిగిన శమ్మి పూజ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు మోతె శ్రీనివాస్, కులకర్ణి కిషన్ రావు , చంద్రశేఖర్ రావు, సత్యనారాయణ, సందెల మల్లయ్య, మహిపాల్ గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాలలో జరిగిన దసరా ఉత్సవాలలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీలు రాజ్ దాస్, వినీత దుర్గారెడ్డి, ఆయా గ్రామాలలో మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు, తదిరతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి - సైకియాట్రిస్ట్ డాక్టర్ జి. రమణ

**లింగంపేట్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సైకియాట్రిస్ట్ డాక్టర్ జి రమణ అన్నారు. ఆయన గురువారం జిల్లా మానసిక ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడి యట్ దశలో ప్రేమ అనే ఆకర్షణకు లోనవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అది కేవలం ఆకర్షణని వయసుతో వచ్చే ఆలోచనలే అన్నారు. అట్టి విషయంలో విద్యార్థులు జాగ్రత్త పడాలని సూచించారు. అంతేకాకుండా మత్తు పదార్థ జోలికి అస్సలు వెళ్లకూడదని తెలిపారు. మొబైల్ ను సమాచార సేకరణ కోసమే వినియోగించాలని వినోదం కోసం వినియోగిస్తే సెల్ఫోన్లకు బానిసలు అవుతూ చదువుపై శ్రద్ధ తగ్గుతుందని అన్నారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకోవడం కోసం మంచి వాతావరణ సృష్టించుకోవాలని సూచించారు. మానసికంగా ఎటువంటి సమస్యలు ఎదురైనా దగ్గర్లోని మెడికల్ ఆఫీసర్ లేదా సైక్రియాసిస్ సంప్రదించాలని సూచించారు. ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416 వినియోగించుకొని కౌన్సిలి ంగ్ పొందవచ్చును సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు, కళాశాల ప్రిన్సిపల్ నరేందర్, జిల్లా సోషల్ వర్కర్ డాక్టర్ రాహుల్ కుమార్, సిహెచ్ఓ రమేష్, అధ్యాపకులు అంజయ్య, రాజు, శ్రీలత, ఆరోగ్య సిబ్బంది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయం లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**కామారెడ్డి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలను నిర్వహించారు అధికారికంగా ఈ ఉత్సవాలను నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి, సూపరింటెండెంట్ లు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐలు, డి పి ఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి

**భీమ్‌గల్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



మినీ అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పేర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం యూనియన్ ఆధ్వర్యంలో కో ఆర్డినేటర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ప్రతినిధులు మాట్లాడుతూ మినీ అంగన్వాడీలకు ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. వీరికి పూర్తి వేతనం చెల్లించేలా ట్రెజరి లో ఏర్పాటు చేయాలన్నారు. హెల్పర్స్ ను నియమించడంతో పాటు స్టేట్ వైడ్ గా ఉన్న ఖాళీలను భర్తీ చేయాలనీ కోరారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు కైరె దేవగంగు, యమున, మంజుల, గంగామణి, చంద్రకళ, పద్మ, వసంత తదితరులు ఉన్నారు.

# ఉరివేసుకుని వ్యక్తి మృతి

**భీమ్‌గల్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



భీమ్‌గల్ శివగల్లికి చెందిన దడిమే రాజేందర్ (59) ఉరి వేసుకుని మృతి చెందాడు. ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు మద్యానికి బానిసగా మారాడు. తాగుడు మానాలని కుటుంబ సభ్యులు మందలించడంతో ఇంటి నుండి వెళ్ళిపోయాడు. గ్రామ శివారు లోని అడ్డగుట్ట వద్ద చెట్టుకు ఉరివేసుకుని బలవన్మరణం చెందాడు. మృతుని భార్య శోభ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

## ఆర్మూర్ ఎమ్మెల్యే పై పోలీసులకు ఫిర్యాదు

(మొదటిపేజీ తరువాయి..)

మీరా శ్రావణ్, భరత్, వంశీ, చింటూ తదితరులు డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో జరిగిన విషయంపై స్పందిస్తూ హిందువులు నపుంసకులు, చేతకాని దద్దమ్మలు, చెక్కే గాళ్లు, చెత్తా నా కొడుకులు అని సంబోధిస్తూ మాట్లాడడాన్ని తప్పు పట్టారు. ఎమ్మెల్యే బాధ్యతను మరిచి హిందూ సమాజాన్ని దూషించడం మానుకోవాలని హెచ్చరించారు. ఎమ్మెల్యే పై వెంటనే విచారం గారికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**చర్చనీయాంశంగా మారిన ఫిర్యాదు..**

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు చేసిన పోలీసు ఫిర్యాదు చర్చనీయాంశంగా మారింది. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి అనుచరులు ఫిర్యాదు చేయడం ఆసక్తికరంగా మారింది. ఆర్మూర్ ప్రాంతంలో బిఆర్ఎస్, బిజెపిల మధ్య వైరం మొదలైనట్లు తెలుస్తోంది. గతంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులకు సింహ స్వప్నంగా మారిన రాకేష్ రెడ్డి పై ఫిర్యాదు చేయడం ఏంటని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. హిందూ ధర్మం కోసం నిరంతరం పోరాడుతున్న ఎమ్మెల్యే పై ఫిర్యాదు చేయడమా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన ఆశన్న గారి జీవన్ రెడ్డి, పొద్దుటూరి వినయ్ రెడ్డి లను ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మొదటినుండి టార్గెట్ చేస్తనే ఉన్నాడు. దీంతో ఆర్మూర్ నియోజకవర్గంలో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య పోరు ఆసక్తికరంగా మారిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



గత మూడు సంవత్సరాలు నుండి డిగ్రీ కళాశాలకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రావడం లేదని కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ లోని వివిధ ప్రవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు గురువారం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బాన్సువాడ బస్టాండ్ పరిధిలోని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., గత మూడు సంవత్సరాల నుండి రీయంబర్స్మెంట్ రాకపోవడం వలన కళాశాల అద్దె చెల్లించడం, అధ్యాపకులకు జీతాలు ఇవ్వడం, కరెంటు బిల్లులు కట్టుకోవడం ఇబ్బందిగా మారిందని, రాష్ట్ర నాయకులు పిలుపుమేరకు ఈనెల 14వ తేదీ నుండి నిరవధిక బందును పాటిస్తున్నామని, కావున రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, సహృదయంతో తొందరగా స్పందించి బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలములోని ఎస్ ఎస్ ఎల్, శశాంక్ డిగ్రీ %డ% పీజీ కళాశాల, మరియు పిట్లం ఎస్ వి డిగ్రీ కళాశాల, జుక్కల్ రెయిన్బో డిగ్రీ కళాశాల, మద్నూర్ రత్న డిగ్రీ కళాశాల యాజమాన్యాలు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలను తనిఖీ చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి..)



విద్యార్థులు ఎలా చదువుతున్నారు అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల హెడ్మాస్టర్ మరియు చైర్మన్ తో మాట్లాడుతూ., ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఒక్క విద్యార్థి బడికివచ్చే విధంగా చూడాలని అన్నారు. పాఠశాలలో పరిశుభ్రతతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని ఆయన సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కామారెడ్డి హౌసింగ్ బోర్డు కాలనీలో దుండగుల బీభత్సం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

- **ఆలయాన్ని ధ్వంసం చేసి విగ్రహాల అపహరణ**
- **దుండగులను పట్టుకుని విగ్రహాలను అప్పగించాలని పట్టణ సి ఐ కి**
- **మెమోరాండం సమర్పించిన కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు**





మండలంలోని బిటిఎస్ వద్ద ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని దక్షిణ ప్రాంగణంలో విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ సహాయ ఆచార్యులు పదోన్నతులు ఇవ్వడంలో తీవ్రమైన జాప్యం జరుగుతున్నందున అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా గురువారం అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించకపోవడం, అర్హత ఉన్న పదోన్నతులు పొందలేక పోతున్నామని తెలిపారు. అధికారులు స్పందించి పదోన్నతులు కల్పించాలని కోరారు. అనంతరం సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మోహన్ బాబు, హరిత, అంజయ్య, నాగరాజు, ప్రతిజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

## పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే - పాల్గొన్న ఆగ్రోస్ చైర్మన్, సబ్ కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**





కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బుడ్మి పి. ఏ. సి. ఎస్ పరిది తాడ్కొల్ గ్రామంలో, బిర్కూర్ మండలం బిర్కూర్ పి. ఏ. సి. ఎస్ పరిది బిర్కూర్ గ్రామం, బరంగ్ఎడ్గి గ్రామాలలో, వర్ని మండలం హుమ్నాపూర్ పి. ఏ. సి. ఎస్ పరిది హుమ్నాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆగ్రోస్ చైర్మన్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి నష్టం జరగకూడదని, రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, వాన కాలం పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన సన్నం రకం దాన్యానికి ప్రోత్సహకంగా క్వింటాలుకు 500/- బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కావున రైతులు సద్వినియోగ పరచుకోవాలని, రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకూడదని, ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/- రూపాయలకు, కామన్ గ్రేడ్ 2300/- రూపాయలకు కొనుగోలు చేస్తుందని, రైతులు శుభ్రం చేసి పొల్లు లేకుండా, తేమ 17% లోపు ఉండేలె కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి కి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి బ్యూరో, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



మహర్షి వాల్మీకి గొప్ప కవి అని, తత్వవేత్త గా పేరుగడించారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ గా ప్రకటించినందున గురువారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., మహర్షి వాల్మీకి జయంతి ఆశ్వీయుజ పౌర్ణమి రోజున నిర్వహించుకోవడం జరుగుతున్నదని తెలిపారు. మహర్షి వాల్మీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఒక కవి గా, తత్వవేత్తగా పేరుగడించారని, మహర్షి వాల్మీకిని ఆదికవిగా అభివర్ణిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి బ్యూరో, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రతీ ఉద్యోగి ఆరోగ్య పరీక్షలు నిర్వహించికోవాలని, దైనందిన జీవితంలో ప్రతీ ఒక ఉద్యోగి తన ఆరోగ్య పరిరక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సంయుక్తంగా గురువారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిభిరం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., ఉద్యోగుల సంక్షేమం కోసం ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అంతకుముందు పలు పరీక్షల నిర్వహణ కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో 370 మంది ఉద్యోగులు వివిధ పరీక్షలు నిర్వహించుకున్నారు. సి.బి.పి., ఎల్.ఎఫ్.టీ, బ్లడ్ యూరియా, ఏ1సి, మొదలగు పరీక్షలు నిర్వహించుకున్నారు. ఇందులో కొంతమందికి శుక్రవారం రోజున డాక్టర్ల సూచన మేరకు లిపిడ్ ప్రొఫైల్, బి 12, థైరాయిడ్, తదితర పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్ నేతృత్వంలో ఈ ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, %ణూఔూ% అధ్యక్షులు రాజారాం, కార్యదర్శి దయానంద్, టీ.ఎన్.జి. ఒ. అధ్యక్షులు వెంకట్ రెడ్డి, టీ.జి. ఒ. అధ్యక్షులు దేవేందర్, కార్యదర్శి సాయిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





# పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయులు నిరసన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లం ప్రాథమిక పాఠశాలలో ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎస్ జి జి టీచర్లకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని ప్లకార్డులతో నల్ల బ్యాడ్జ్ ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి టి సంఘ నాయకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ., ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో ఎస్ జి టి లకు ఓటు హక్కు కల్పించాలని, 317 జీవో వల్ల నష్టపోతున్న ఎస్ జీ టీ ఉపాధ్యాయులకు త్వరగా న్యాయం చేసి వారి స్వంత జిల్లాలకు పంపాలని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించి మౌలిక వసతులు కల్పించాలని, ఎన్నో ఏళ్లుగా సీఆర్పీలుగా, ఎం ఐ ఎస్ సమన్వయకర్త గా విధులు నిర్వహిస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించే విధంగా వారిని పర్మినెంట్ చేయాలని,ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం లకు మండల నోడల్ అధికారి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిరాం, ఎల్ హెచ్ ఎల్ హెచ్ఎం గోపి, చైతన్య, రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎవరు అధైర్య పడొద్దు

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

- **తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం...!!**
- **సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్...!**



బుధ వారం అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన వడ్లు తడిసిపోయాయని రైతులు ఆవేదన చెందుతున్నారు విషయం తెలుసుకున్న సొసైటి చైర్మన్,ఎగుల నర్సింలు, వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ లు గురువారం ఉదయం మీసంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం, గండి మాసం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఎల్లారెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ ,ధాన్యం పండించిన రైతులు ఎవరు ఆవేదన పడవద్దని రైతులకు ధైర్యం చెప్పారు వారు మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేలా ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్తామని వారన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతులు ఎవరు అధైర్య పడొద్దు అని , త్వరలోనే ఎమ్మెల్యే మదన్మోహన్ కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తారని ఎవరు అధర్య పడద్దని రైతులకు పలు సూచనలు చేశారు, కొనుగోలు కేంద్రాల వద్దకు గన్ని బ్యాగులు అందే విధంగా ఏర్పాటు చేశామని కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఇప్పటికే ఎమ్మెల్యే మదన్ మోహన్ పలు సూచనలు చేసినట్లు తెలిపారు ఆయా కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మదన్మోహన్ రావు తో కలిసి పరిశీలించి రైతుల ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాన్ని ,కొనుగోలు చేస్తామని తెలిపారు ఆయన వెంట రైతులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి ఉక్కుపాదం

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**నిజామాబాద్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



గంజాయి, క్లోరోఫామ్, అల్ప్రాజోలం వంటి మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత అధికారులు కలిసికట్టుగా కృషి చేస్తూ పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన గురువారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణ తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సూచనలు చేశారు. జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని అన్నారు. జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతాలైన వైజాగ్, పాడేరు, అరకు తదితర ఏరియాల నుండి నిజామాబాద్ మీదుగా గంజాయి మహారాష్ట్రకు స్మగ్లింగ్ చేస్తున్నందున గట్టి నిఘా ఉంచాలన్నారు. ముఖ్యంగా రోడ్డు, రైలు మార్గాల ద్వారా వీటిని రవాణ చేసే అవకాశాలు ఉన్నందున ఆర్టీసీ, రైల్వే అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి విక్రేతలను, దానిని వినియోగించే వారిని గుర్తించి కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు. అదేవిధంగా కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వలను వెలికితీయాలని, పోలీస్, ఎక్సయిజ్, రవాణ శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు వివరిస్తూ విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు అలవాటుపడకుండా ఉండేందుకు వీలుగా కళాశాలల్లో క్రమం తప్పకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటుపడిన వారిని వ్యసనం మానుకునేలా డీ-అడిక్షన్ సెంటర్లలో చేర్పించాలని అన్నారు. 2023 సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో ఈ ఏడాది గంజాయి కేసులు కొంతవరకు తగ్గాయని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ వివరించారు. ఎక్సయిజ్ శాఖతో సమన్వయం పెంపొందించుకుని మత్తు పదార్థాలు రవాణ, వినియోగాన్ని పూర్తిగా అరికట్టే దిశగా పోలీస్ శాఖ తరపున కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ఆర్టీసీ ఆర్.ఎం జానీరెడ్డి, డీఐఈఓ రవికుమార్, అటవీ, రవాణ, వాణిజ్య పన్నులు, షధ నియంత్రణ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాచారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే

**మాచారెడ్డి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



మాచారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగుల ఓపి రిజిస్టర్ ను, సిబ్బంది రిజిస్టర్ లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులకు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆస్పత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే తనకు నేరుగా తెలియజేయాలని అన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన బీర్కూరు బంద్

**బీర్కూర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**



బీర్కూరు మండల కేంద్రంలో గురువారం రోజు హిందూ సంఘాల పిలుపు మేరకు బీర్కూరు బంద్ ప్రశాంతంగా ముగిసింది. గత కొన్ని రోజులుగా హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో గురువారం బీర్కూరు బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందు కారణంగా ఉదయం నుంచి బీర్కూరులో దుకాణదారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై రాజశేఖర్, ఏఎస్సై సీతారామమ్మ బందోబస్తును నిర్వహించారు.

## ప్రైవేట్ ఆసుపత్రిలో బాలుడు మృతి - బంధువుల ఆందోళన

**(మొదటిపేజీ తరువాయి..)**



రూ. 3 లక్షల ప్యాకేజీ వైద్యుడితో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు. వైద్యం కోసం ఒప్పంద ప్రకారం రూ. లక్ష చెల్లించడం జరిగిందన్నారు. అయితే బాలుడి పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందాడని వైద్యులు తెలిపారని వెల్లడించాడు. బాలుడి మృతదేహాన్ని అప్పగించాలని వైద్యులను కోరగా మిగతా 2 లక్షల డబ్బులు చెల్లిస్తేనే మృతదేహాన్ని అప్పగిస్తామని స్పష్టం చేశారని అన్నారు. అయితే రూ. 50వేలు చెల్లిస్తానని చెప్పినా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. వైద్యులపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రామేశ్వరంపల్లి డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



కామారెడ్డి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరి స్తానని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా హామీ ఇచ్చారు. గురువారం పట్టణంలోని రామేశ్వరం పల్లి కాలనీలో పర్యటించి డబల్ బెడ్ రూమ్ కాలనీలోని నెలకొన్న సమస్యలు, వీధిదీపాలు, డ్రైనేజ్ క్లీనింగ్, నీటి సమస్యలను వీలైనంత తొందరలో పరిష్కరిస్తానని, అలాగే పట్టణంలోని వార్డుల వారిగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మాస్ క్లినిక్ గురించి చైర్ పర్సన్ వివరించారు. వీలైనంత తొందరలో కలెక్టర్ తో మాట్లాడి, పట్టాలు కూడా ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. అనంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, ఆర్.ఐ ఫుల్ సింగ్, మున్సిపల్ అధికారులు, జవాన్లు పాల్గొన్నారు.

## పోలీస్ సంస్మరణ వారోత్సవాలు ప్రారంభం - పోలీస్ కమీషనర్

**నిజామాబాద్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



నిజామాబాద్ పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను విధి నిర్వాహణలో భాగంగా త్యాగం చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ అన్నారు. పోలీస్ త్యాగం వల్లనే నేడు శాంతియుత వాతవరణం నెలకొన్నదని, ప్రజలు కూడా శాంతి యుతంగా ఉంటున్నారని కొనియాడారు. త్యాగలను గుర్తు చేసుకోవడంలో భాగంగా ఈనెల 21 నుండి 31తేది వరకు నిజామాబాద్ కమీషనరేటులోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజనల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో అమరవీరుల దినోత్సం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వారోత్సవాల్లో క్యాండిల్ ర్యాలీలు, ద్విచక్ర వాహనాలతో ర్యాలీలు, వ్యాసరచన పోటీలు, ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిలిం పోటీలు, ఉచిత రక్తదాన శిబిరం కార్య క్రమం, జాతీయ ఐక్యత దినోత్సవం ఏర్పాటు చేయ నున్నట్లు వెల్లడించారు. పోలీస్ కళా బృందం పోలీస్ బ్యాండ్ ద్వారా జనరద్దీ గల ప్రాంతాలలో కార్యక్రమాల నిర్వహణ జరుగుతుందని వెల్లడించారు. అన్ని సినిమా థియేటర్స్ యందు స్లైడ్స్ ద్వారా ప్రచారం మొదలగు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు.

## ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.

**- వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి..**

**బీర్కూర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



బీర్కూరు మండల కేంద్రంలో గురువారం రోజు బీర్కూర్ పిఏసిఎస్ మరియు బరంగేడిగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ., తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి నష్టం జరగకూడదని రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వానకాలం పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన సన్నరకం దాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందని, రైతులు తొందరపడి దళారులకు విక్రయించొద్దని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని దళారులకు సన్న రకం వడ్లు అమ్ముకొని మోసపోకూడదని ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలను, కామన్ గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయలను ఇచ్చి కొనుగోలు చేస్తుందని పొల్లు లేకుండా తేమ 17% లోపు ఉండేలా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, పిఏసిఎస్ చైర్మన్ కొల్లి గాంధీ, విజయ ప్రకాష్, శశికాంత్, ఆవారి గంగారం తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఏదీ జీవన భృతి?

**(మొదటి పేజీ తరువాయి.. )**



మాటలు చెప్పింది. ప్రతి డ్రైవర్కు ఏడాదికి రూ. 12వేల జీవన భృతి కల్పిస్తామని అసెంబ్లీ సాక్షిగా మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశంలో ఇదే విషయం స్పష్టం చేశారు. సర్కారు చేసే సాయం రోజుకు రూ.33 అని, ఇది తమ జీవనానికి ఎలా సరిపోతుందని ఆటో డ్రైవర్లు అప్పట్లోనే మండిపడ్డారు. ప్రభుత్వం మాత్రం అది కూడా అమలు చేయడం లేదు. ఇప్పటి వరకూ ఒక్క డ్రైవర్ అకౌంట్లో కూడా రూపాయి పడింది లేదు. ప్రభుత్వ ఉద్యోగులు, సింగరేణి, ఆర్టీసీ కార్మికులకు దసరా సందర్భంగా బోనస్ ప్రకటించిన ప్రభుత్వం ఆటో కార్మికులను ఎందుకు పట్టించుకోవడం లేదని ఆటో డ్రైవర్ యూనియన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు నిత్యం వందలాది ఆటోలు వస్తూ పోతూ ఉంటాయి. తద్వారా అనేక కుటుంబాలకు ఉపాధి లభిస్తున్నది. గతంలో నిత్యం ఖర్చులన్నీ పోగా నాలుగైదు వందల చేతికి వచ్చేవి. కుటుంబ పోషణకు ఇబ్బంది ఉండేది కాదు. ఫ్రీ బస్సు వచ్చాక ఆటోలకు ఆదరణ తగ్గింది. గతంలో వచ్చిన డబ్బులో సగం గిరాకీ కూడా ఉ ఒడడం లేదు. రోజుకు రూ.200 కూడా మిగలడం లేదని డ్రైవర్లు వాపోతున్నారు. బండి కిస్తీలు కూడా చెల్లించలేకపోతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు అప్పులు తెచ్చి చెల్లిస్తుండగా, మరికొందరు కిస్తీలు కట్టలేక చేతులెత్తేస్తున్నారు. దాంతో ఫైనాన్స్ వాళ్లు బండ్లను గుంజుకుపోతున్న ఘటనలు కనిపిస్తున్నాయి. ఇటీవల అప్పుల బాధ తాళలేక భూదాన్‌పోచంపల్లి మండలంలో ఓ ఆటో డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీవన భృతి అందించాలని ఆటో కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

**జీవనభృతి అందించాలి - సంతోష్ (ఆటో డ్రైవర్) :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. సంవత్సరానికి రూ.12 వేలు జీవన భృతిని ఇస్తామని చెప్పి నెలలుగా కాలం గడుపుతున్నది. ఈఎంఐలు కట్టలేక, కుటుంబ ఖర్చులకు వెళ్లక ఆర్థిక ఇబ్బందులతో చనిపోయిన ఆటో డ్రైవర్లు ఉన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జీవన భృతిని అందించాలి. లేకుంటే పెద్ద-ఎత్తున ఆందోళనలు చేపడతాం..

# గ్రంథాలయ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

## - సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందించిన పట్టణ బీజేపీ నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని గ్రంథాలయం శిథిలావస్థకు చేరిందని గత సంవత్సరం నూతన గ్రంథాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటి వరకు గ్రంథాలయ నిర్మాణం చేపట్టకపోవడం పట్ల బిజెపి నాయకులు గురువారం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., గ్రంథాలయం తాత్కాలికంగా మినీ స్టేడియంలో నిర్వహించడం వల్ల గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం చొరవచూపి వెంటనే గ్రంథాలయ నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు తూప్తి ప్రసాద్, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్,సీనియర్ నాయకులు కోణాల గంగారెడ్డి, అశ్విన్, అందే చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితంతో వృద్ధురాలు చెరువులో పడి మృతి

**కామారెడ్డి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



మతిస్థిమితం లేక బాల్ రాజవ్వ (95) చంపల్లి గ్రామానికి చెందిన బాలరాజువ్వ చెరువులో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మృతురాలు కొడుకు కుమ్మరి సిద్ధయ్య తండ్రి రాజయ్య క్యాసం పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి సిద్దయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని గ్రామానికి చెందిన వృద్ధురాలు బాలరాజ్ అవ్వ గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేక ఇంటి నుంచి వెళ్ళిపోయి ఎంత వెతికినా దొరకకపోవడంతో తిరిగి ఇంటికి తీసుకువచ్చి ఇంటిదగ్గర ఉండమని చెప్పడంతో గురువారం ఎవరికీ చెప్పకూకుండా చెరువులో పడి మృతి చెందినట్లు కుమారుడు తెలిపారు. కొంతకాలంగావయసు మీద బడడంతో చెవులు వినపడకుండా పోవడంతో దానికి తోడు మతిస్థిమితం తో మృతి చెందడం జరిగిందని కొడుకు కుమ్మరి సిద్దయ్య తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం మధ్యాహ్నం మృతి చెందినట్లు గ్రామ షీవారు చెరువు నుండి బయటకు తీసిన తర్వాత గురువారం మధ్యాహ్నం 12 గంటలకు మృతి చెందినట్లు తెలిసిందని మా యొక్క తల్లి మరణం పై ఎలాంటి అనుమానాలు లేవని రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో కుటుంబ సభ్యులకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిన కాంగ్రెస్ నాయకులు

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



రాజంపేట మండలం ఆర్గో%శీ%డ, కొండాపూర్, ఎల్లారెడ్డి పల్లి, గుండారం, సిద్దాపూర్, గ్రామాలలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ 13 చెక్కలను స్వయంగా లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి ఇవ్వడం జరిగింది.ఇది ప్రజల ప్రభుత్వం, రూపాయి ఖర్చు లేకుండా లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ సల్మాన్,, మండల కమిటీ, గ్రామ అధ్యక్షులు,యూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**నాగిరెడ్డి పేట్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు 5 లక్షల ఒక వెయ్యి రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితుల ఇండ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్, మండల ప్రధాన కార్యదర్శి కిష్టయ్య,ఎల్లారెడ్డి నియోజక వర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కలాలి సురేందర్ గౌడ్, నాగిరెడ్డిపేట్ గ్రామ అధ్యక్షుడు,సాయ గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు,నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**సదాశివనగర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగారెడ్డి, గ్రామ అధ్యక్షులు అరిగే గణేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్య నాయక్, వెయ్యాల సాయిలు తదితరులు పాల్గొన్నారు

# గాలికుంటు వ్యాధి వారణకు టీకాలు

**సదాశివనగర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో గురువారం గాలి కుంటు వ్యాది నివారణకు టేకాలు వేశారు. జాతీయ పశు వ్యాధుల నివారణలో బాగంగా పశువులకు టీకాలు వేసీనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ డైరి అధ్యక్షులు దుబ్బాక నర్సారెడ్డి, బి.ఎం.సి సూపర్ వైజర్ యాడారం రమేష్, వైద్య సిబ్బంది అహల్య, గోపాల మిత్ర మురళి, రైతులు పైడి చిన్ను, పయ్యావుల నరేష్ తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సదాశివనగర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**




వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి తెలిపారు. మండలం లోని లింగంపల్లి గ్రామంలో గురువారం వరికొనుగోలు కేంద్రం ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. వరి ఏ గ్రేడ్ రకానికి క్వింటాలు కు 2320/- రూ.లు, బి.గ్రేడ్ కు2300/- రూ.లు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ను రైతులు పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాబురావు, ధమోదర్ రావు, లింగారావు రమేష్ రావు, చందర్ రావు, సాయిలు, బల్వంత్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# పురపాలక చైర్మన్ ను సత్కరించిన ట్రాన్స్ కో ఉద్యోగులు..!

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



ఎల్లారెడ్డి పురపాలక సంఘం అధ్యక్షుడు గా ఎన్నికైన పద్మ శ్రీకాంత్ ను గురు వారం బదిలీ పై వచ్చిన ట్రాన్స్ కో లైన్ ఇన్స్పెక్టర్ జగదీష్, లైన్ మెన్ శశికాంత్ రెడ్డిలు విధుల్లో చేరి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకే ను అందించారు. వారి వెంట ట్రాన్స్ కో ఫోర్ మేన్ గంగాధర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సిద్దెందర్ రెడ్డి,యం గౌడ్,అరుణ్, ప్రేమ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అతి వేగంతో ఒక యువకుడి నిండు ప్రాణం బలి

**కమ్మర్పల్లి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**





బీర్కూరు మండల కేంద్రంలో గురువారం రోజు హిందూ సంఘాల పిలుపు మేరకు బీర్కూరు బంద్ ప్రశాంతంగా ముగిసింది. గత కొన్ని రోజులుగా హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో గురువారం బీర్కూరు బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందు కారణంగా ఉదయం నుంచి బీర్కూరులో దుకాణదారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై రాజశేఖర్, ఏఎస్సై సీతారామమ్మ బందోబస్తును నిర్వహించారు.

## శానిటేషన్ పనులు సక్రమంగా చేపట్టాలి

**లింగంపేట్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



శానిటేషన్ పనులు సక్రమంగా చేపట్టాలని ఎంపీఓ మలహరి పంచాయతీ కార్మికులకు సూచించారు. గురువారం గ్రామపంచాయతీ కార్మికులు లింగంపేట్ మండల కేంద్రంలోని మురికి కాలువల పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఆయన సందర్శించి పరిశీలించారు. ఈయన వెంట పంచాయతీ ఈవో శ్రవణ్ ఉన్నారు.

## ఇద్దరు హాస్టల్ సిబ్బందికి మెమోలు జారీ

**(మొదటిపేజీ తరువాయి..)**

కుటుంబ సభ్యులు వచ్చి విద్యార్థులను ఇంటికి తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి రజిత ఆదేశాల మేరకు ఏఎస్ డబ్ల్యూ అధికారి వెంకటేష్ హాస్టల్ ను సందర్శించి విచారణ జరిపారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్ రాములు, నైట్ వాచ్ మెన్ అన్వర్ లకు మెమోలు జారీ చేస్తున్నట్టు ఏఎస్ డబ్ల్యూ అధికారి వెంకటేష్ విలేకరులకు తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తున్నట్టు ఆయన తెలిపారు.

## కార్ ఢీ కొని ఒకరి మృతి

**మాక్లూర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

కార్ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం ఆర్మూర్ కు చెందిన సుమన్ (37) నిజామాబాద్ తూనికలు కొలతల శాఖలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే విధులు ముగించుకొని తిరిగి వెళుతుండగా రాంచంద్రపల్లి శివారులో అతివేగంగా వచ్చిన కార్ వెనక నుండి ఢీ కొట్టడంతో మృతుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## పాడిపశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు

**రాజంపేట, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

రాజంపేట గ్రామంలో పాడి పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివార తుకులు చేయడం జరిగింది. రైతులు తమ పశువులు తప్పకుండా టీకాలు వేసుకొని పశువులను బారిన పడకుండా కాపాడుకొవాలని జిల్లా సహాయ సంచాలకులు డా. సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధి డా. అనిల్ రెడ్డి.అంకొక్క రాడ వీదయ్యా. రమేష్, రాములు, రాజేశ్వర్ గ్రామరైతలు పాల్గొన్నారు.



## తపస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమం

**కామారెడ్డి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమంలో తపస్ ఆధ్వర్యంలో చురుకుగా ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నమోదు చేస్తున్నామని జిల్లా అధ్యక్షులు రాఘవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లా శాఖ పక్షాన తిప్పాపూర్ గ్రామంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని తపస్ జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవరెడ్డి అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం మేరకే అదిలాబాద్, నిజామాబాద్,మెదక్,కరీంనగర్, జిల్లా ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా జడ్పీహెచ్ఎస్ తిప్పాపూర్ లో ఓటర్ నమోదు పత్రాలు తపస్ శాఖ పక్షాన అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పులగం రాఘవరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధ్యాయులందరూ విధిగా తమ ఓటు హక్కు నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పటిష్టమైన విద్యా వ్యవస్థ నిర్మాణం లో



భాగస్వామ్యం అవ్వాలని సమాధానం సమాజానికి మార్గ నిర్దేశం చేయాలని ఉపాధ్యాయులు నరసింహారెడ్డి,,ఉమారాణి,విష్ణు ప్రియ,సురేష్, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల అవస్థలు..

### పంచాయతీ వ్యవస్థలో మౌలిక సమస్యలు..

గ్రామీణ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలకమైన పాత్ర పోషిస్తారు. కానీ, ప్రస్తుతం వీరు ఎన్నో అవస్థలను ఎదుర్కొంటున్నారు. ప్రధాన సమస్య నిధుల కొరత. ప్రాథమిక అవసరాలకు కూడా సరిపడా నిధులు లభించక, పంచాయతీ కార్యదర్శులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నారు. గ్రామాల అభివృద్ధి ప్రణాళికలు ఏటా రూపొందించబడుతున్నా, అవి కాగితాలపై మాత్రమే పరిమితమవుతున్నాయి. గ్రామస్తులకు అవసరమైన నీటి సరఫరా, రహదారులు, మురుగునీటి మార్గాల నిర్వహణ వంటి అనేక కార్యక్రమాలు నిలిచిపోయాయి. ప్రజలు, పంచాయతీ కార్యదర్శుల మధ్య విభేదాలు కూడా పెరుగుతున్నాయి. గ్రామ ప్రజలు తమ సమస్యలు సకాలంలో పరిష్కారం కావడం లేదని మండిపడుతుండగా, కార్యదర్శులు నిధుల కొరతను ముఖ్య కారణంగా చూపిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు తమ దైన స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, నిధులు లేక పనులు నిలిచిపోవడంతో ప్రజల నుంచి వచ్చిన ఒత్తిడిని ఎదుర్కోవడం కష్టం అవుతోంది.

**మండల స్థాయి ప్రత్యేక అధికారుల వైఫల్యం:**

గ్రామాల్లో పంచాయతీ వ్యవస్థ పనితీరు బాగా మెరుగుపడాలంటే, మండల స్థాయి అధికారుల పూర్తి సహకారం అవసరం. కానీ, ఇటీవలి కాలంలో మండల స్థాయి ప్రత్యేక అధికారులు తగిన విధంగా కార్యదర్శులతో సమన్వయం చేసుకోవడం లేదనే ఆరోపణలు పెరుగుతున్నాయి. వారి నిర్లక్ష్యం పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ప్రత్యేకంగా, పంచాయతీ కార్యాలయాల్లో మౌలిక సదుపాయాల లేమితో పాటు, మండల స్థాయి అధికారుల అసమర్థత కూడా పంచాయతీ కార్యదర్శుల పనులను మరింత కష్టతరం చేస్తోంది. చాలా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు తమ గ్రామ పర్యటనలు సక్రమంగా చేయకపోవడం వల్ల గ్రామస్థులు తమ అవసరాలు, సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లలేకపోతున్నారు. దీంతో పంచాయతీల పనులు గాడి తప్పిపోతున్నాయి.

**సర్పంచులు లేక గ్రామాల్లో పనుల నిలకడలు:**

ఇక పంచాయతీ సర్పంచుల స్థితి మరింత దిగజారింది. అనేక గ్రామాల్లో సర్పంచులు లేకపోవడం వల్ల పంచాయతీ కార్యదర్శులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక సర్పంచి ఉండకపోవడంతో పంచాయతీ పనులు సక్రమంగా జరగడం లేదు. ఇంతటి కుదుపు వల్ల గ్రామాల్లో పథకాలు అమలు చేయడానికి నాయకత్వం కరువవుతోంది. గ్రామాల్లో ప్రజలు తమ గ్రామాల అభివృద్ధి కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. కానీ, సర్పంచులు లేకపోవడం వల్ల ప్రజలకు అందాల్సిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయి. తాత్కాలిక పరిష్కారాల కోసం కొన్ని మార్గాలు చూపినా, అవి ఫలప్రదంగా ఉండటం లేదు.

**నిధుల కొరత - రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఫల్యాలు:**

ఇలాంటి సమస్యల వేలు నుంచి బయటపడాలంటే, పంచాయతీలకు సరైన నిధులు అందించడం అత్యంత అవసరం. కానీ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పంచాయతీలకు సరిపడా బడ్జెట్ కేటాయించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. నిధులు రాకపోవడం వల్ల పంచాయతీలు వారి పనుల్లో తీవ్ర అవరోధాలను ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీ వ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం, పంచాయతీ కార్యదర్శులు ఎన్ని సమస్యలు ఉన్నా వాటికి సముచిత పరిష్కారం చూపకుండా ఉండటం వారి విధులను మరింత క్లిష్టంగా మార్చింది. పల్లెటూరుల్లో అవసరమైన ప్రాథమిక సదుపాయాలు లేవని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో నీటి సరఫరా, రహదారుల నిర్వహణ వంటి ప్రాథమిక అంశాలపైనా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల పంచాయతీ కార్యాలయాల్లో ఉన్న సమస్యలు రోజు-రోజుకూ పెరిగిపోతున్నాయి.

**పంచాయతీ వ్యవస్థ పునర్నిర్మాణం -సంస్కరణల ఆవశ్యకత:**

ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు పంచాయతీ వ్యవస్థకు సంబంధించిన కట్టుబాట్లను పూర్తిగా పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పంచాయతీ కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, మండల స్థాయి అధికారులకు పూర్తి బాధ్యతలను అప్పగించడం, పంచాయతీ నిధుల కేటాయింపులను సకాలంలో విడుదల చేయడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గ్రామ స్థాయిలో ప్రజలకు అందాల్సిన సేవలు సక్రమంగా అందాలంటే, పంచాయతీ వ్యవస్థలో సమూల మార్పులు అవసరం. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు సకాలంలో తమ విధులు నిర్వర్తించేందుకు తగిన మౌలిక సదుపాయాలు, నిధులు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.